

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.4, కనిష్ఠం 11.8





మాట్లాడుతున్న పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

మోగిన పంచాయతీ నగారా



ఎన్నికల షెడ్యూల్ ఇలా ..

	మొదటి విడత	రెండో విడత	మూడో విడత
నోటిఫికేషన్, నామినేషన్‌ల స్వీకరణ	నవంబరు 27	నవంబరు 30	డిసెంబరు 3
నామినేషన్‌ల చివరిరోజు	నవంబరు 29	డిసెంబరు 2	డిసెంబరు 5
నామినేషన్‌ల స్ర్కూట్నీ	నవంబరు 30	డిసెంబరు 3	డిసెంబరు 6
నామినేషన్‌ల విత్‌డ్రా	డిసెంబరు 3	డిసెంబరు 6	డిసెంబరు 9
పోలింగ్, ఫలితాలు	డిసెంబరు 11 (2గం..ల నుంచి)	డిసెంబరు 14 (2గం..ల నుంచి)	డిసెంబరు 17 (2గం..ల నుంచి)



- సర్పంచ్, వార్డు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- ఈ నెల 27, 30న మొదటి, రెండు నామినేషన్ల ప్రక్రియ
- డిసెంబరు 3న మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ
- డిసెంబరు 11,14,17 తేదీల్లో మూడు విడతల పోలింగ్, అదే రోజు ఫలితాలు
- మొదటి విడతలో 167 జీపీలు, 1520 వార్డులు
- రెండవ విడతలో 197 జీపీలు, 1654 వార్డులు
- మూడవ విడతలో 168 జీపీలు, 1482 వార్డుల్లో ఎన్నికలు
- అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్

కామారెడ్డి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల నగరా మోగింది. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ , పోలింగ్ తేదీలను ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియ ఈ నెల 27 నుంచి మొదలు కాగా డిసెంబరు 17న ముగియనుంది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మరు క్షణం నుంచే కోడ్ అమలులోకి వచ్చిందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. కామారెడ్డి జిల్లాలో 532 గ్రామ పంచాయతీలు, 4,656 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇప్పటికే సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేయడంతో పాటు ఓటరు జాబితాను ప్రటికంచారు. ఎన్నికల అధికారులను, పోలింగ్ సిబ్బందిని నియమించనున్నారు. నేడు మొదటి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు జిల్లా ఎన్నికల అధికారి నోటిపికేషన్ జారీ చేయనున్నారు.

మూడు విడతల్లో ఎన్నికలు

జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 532 గ్రామ పంచాయతీలు, 4,656 వార్డు స్థానాలు ఉన్నాయి. మొదటి విడతలో కామారెడ్డి డివిజన్ పరిధిలోని భిక్కనూరు, దోమకొండ, బీబీపేట్, కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట్, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి మండలాల్లోని 167 సర్పంచ్, 1520 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా రెండవ విడతలో ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని గాంధారి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌లోని మూడు మండలాలైన పిట్లం, నిజాంసాగర్,మహ్మద్‌నగర్ మండలల్లోని 197 సర్పంచ్, 1,654 వార్డు స్థానాలు ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడవ విడతలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లీ, జుక్కల్, మద్నూర్, నసురుల్లాబాద్, పెద్దకొడప్‌గల్ మండలాల్లోని 168 సర్పంచ్, 1,482 వార్డు స్థానాలకు (మిగతా 8లో..)

వైఎస్సార్ ప్రవేశపెట్టిన వడ్డీలేని రుణాలను సీఎం ముందుకు తీసుకెళ్తున్నారు

- పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

భిక్కనూరు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో చేపట్టిన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీతో పాల్గొని మాట్లాడారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ అనే మహానుభావుడు పోతూపోతూ రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పులో కూర్చోబెట్టిపోతే కూడా అన్నీ సర్దుకుని అన్నివర్గాల అభివృద్ధికి ముందుకు సాగుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని, కామారెడ్డిలోని ఎస్‌హెచ్‌జీలకు రూ.3కోట్లకు పైచిలుకు వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఈ వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో సీఎం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నాడన్నారు. గత ప్రభుత్వం నాణ్యత లేని చీరలను ఇస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యత కలిగిన చీరలను మహిళలకు అందజేస్తున్నామన్నారు. ఇందిరమ్మ పేరిట అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. రెండవ ఫేజ్‌లో ఇళ్లను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో కేవలం 50వేల పైచిలుకు ఉద్యోగాలను ఇవ్వలేకపోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15నెలల్లోనే దాదాపు 80వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ముమ్మందు మరో 2లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వివరించారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ, రైతు భరోస, ఉచిత కరెంట్, ఫ్రీ బస్సు ఇస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు వచ్చి ఏమి చెబుతున్నా అధికారంలో ఉన్న గత 10 సంవత్సరాల కాలంలో ఏమి చేశారో ప్రశ్నించాలన్నారు. రానున్న కాలంలో షబ్బీర్ నేతృత్వంలో అనేక మంచి కార్యక్రమాలు కామారెడ్డికి రాబోతున్నాయని అన్నారు. అనంతరం షబ్బీర్‌అలీతో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కును, ఇందిరమ్మ చీరలను అందజేశారు.

ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించం

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఫ్రీ కరెంట్, ఇందిరమ్మ ఇళ్లపై ఇటీవల తమకు ఫిర్యాదులు అందుతున్నాయని, చిన్నచిన్న సమస్యలను కూడా అధికారులు పరిష్కరించలేకపోతే ఎలా అని అధికారులను ప్రశ్నించారు. ఇకపై వీటిపై ఫిర్యాదులు వస్తే సహించేది లేదని వెంటనే (మిగతా 8లో..)

మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి

ప్రభుత్వ సలహాదారు పోచారం

బాన్సువాడటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళల ఉన్నతే తెలంగాణ రాష్ట్ర ప్రగతి అని, మహిళలు ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాలకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల రాయితీని పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో 3465 మహిళా సంఘాలకు రూ.3.60 కోట్ల వడ్డీలేని రుణ రాయితీ చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలు కల్తీలేని వ్యాపారాలు చేయాలని, వాటిని ప్రభుత్వం ద్వారా విక్రయించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ధైర్యంగా ముందుకు వచ్చి వ్యాపారం చేస్తే ఇతరుల కంటే ఎక్కువగా సంపాదించవచ్చన్నారు. కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్, సబ్‌కలెక్టర్ కిరణ్మయి, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఏజాస్, వాహబ్, నాయకులు, అధికారులు ఉన్నారు.

విద్యార్థుల సేవాభావం అభినందనీయం

విద్యార్థులు చిన్ననాటి నుంచే సేవాభావాన్ని పెంపొందించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీనివాస్‌గార్డెన్స్‌లో పేదలకు ఆయన చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిపుల్స్ పాఠశాల విద్యార్థులు కరికమాయి ద్వారా పొందిన డబ్బును పేదల కోసం ఖర్చు చేయడం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు, పాఠశాల విద్యార్థులు తదితరులున్నారు.



మహిళలకు చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం

మహిళా సంఘాలు ఆర్థికవృద్ధిని సాధించాలి

- జడ్పీ సీఈవో చంద ర్‌నాయక్

బిచ్కుంద, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాలు ఆర్థికవృద్ధిని సాధించాలని జడ్పీ సీఈవో చందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి జడ్పీ సీఈవో చంద ర్‌నాయక్, ఐకేపీ డీపీఎం సాయిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు గాను 2కోట్ల 76 లక్షల రూపాయల వడ్డీలేని రుణ రాయితీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తూ కోటీశ్వర్లుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి అవసరమైన రుణాలు తీసుకుంటూ వాణిజ్య, వ్యాపార రంగాల్లో సైతం మహిళను అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. మహిళా సంఘాలు ఆర్థిక వృద్ధిని సాధించేందుకు వీలుగా మహిళలకు పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేందుకు, మహిళా శక్తి క్యాంటీన్‌లను, సోయా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం మహిళ సంఘాలకు కేటాయించి రాష్ట్రంలోని కోటి మహిళలకు కోటేశ్వర్లుగా చెయ్యాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రాయితీ రుణాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని 18 ఏళ్ల నిండిన ప్రతీ మహిళా సభ్యులకు ఇందిర మహిళా శక్తి పేరుతో చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ విఠల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె. శంకర్, మున్సిపల్ కమిషనర్ హయుం, రమేష్ దేశాయ్, గోపాల్‌రెడ్డి, యూత్ జిల్లా ప్రెసిడెంట్ యోగేష్, వెంకట్ రెడ్డి, ఏపీఎం గంగారాం, రవీందర్, జగదీష్, ప్రసన్న రాణి, ఎంపీడీఓ గోపాల్ లతో పాటు మహిళా సంఘాల సభ్యులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చెక్కును పంపిణీ చేస్తున్న జడ్పీ సీఈవో



చిరుతపులి మేకలను తిన్న దృశ్యం

చిరుతపులి దాడిలో ఆరు మేకల మృతి

ఎల్లారెడ్డి రూరల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామ శివారులో నల్లకుచ్చ అటవీ ప్రాంతంలో చిరుత పులి దాడిలో ఆరు మేకలు మృత్యువాత పడ్డాయని స్థానికులు మంగళవారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి గ్రామస్థులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని అన్నాసాగర్ ఆజామాబాద్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన మేకల మందలపై చిరుత పులి దాడి చేయగా గ్రామానికి చెందిన మర్దారపు రవి రెండు మేకలు, సురేందర్‌కు చెందిన నాలుగు మేకలు మృతిచెందాయని తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సంబంధితశాఖ నుండి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటన అనంతరం స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ సిబ్బంది పర్యటిస్తూ నిఘా పెట్టాలని కోరుతున్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

సదాశివనగర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, ఆ దిశగానే నియోజకవర్గంలో పనులను వేగంవంతంగా చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంపద పెంచేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగా సదాశివనగర్ పాత చెరువులో 100 శాతం రాయితీతో చేప పిల్లల విత్తనాలను విడుదల చేశామన్నారు. ఎన్నో రోజులుగా మురికి కాలువలు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేక ఇబ్బందులు పడుతున్న సదాశివనగర్ ఎస్సీ కాలనీ వాసుల కోరిక మేరకు రూ.25లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సొంత నిధులు రూ.5లక్షలతో హైమాస్ లైటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా అమర్లబండ ప్రజల కష్టాలను తీర్చలేదని, వారి కష్టాలను చూసిన తాను అమర్లబండ వాగు వద్ద రూ.2.70కోట్లతో బ్రిడ్జి చేపడతామన్నారు. రూ.36లక్షల సొంత నిధులతో పద్మాజీవాడి విండో కార్యాలయ భవనానికి భూమి పూజ చేశారు. నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా మండల కేంద్రంలో 80 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ప్రజల కష్టాలను తీరుస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో సంతోష్‌కుమార్, విండో చైర్మన్లు సదాశివరెడ్డి, గంగాధర్, పార్టీ మండల అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంగ్యానాయక్, సీడీసీ చైర్మన్ ఇర్షాద్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, లింగాగౌడ్, అమర్లబండ అధ్యక్షుడు భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్ దత్తారావు, సీఈవో దేవేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్ చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

గాంధారి: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎల్లారెడ్డి శాసన సభ్యుడు మదన్‌మోహన్ రావు అన్నారు. మంగళవారం గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ చీరలను, డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.78లక్షల చెక్కును ఎమ్మెల్యే, కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభ్యివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోచమ్మ వాగు బ్రిడ్జికి రూ.4.9కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో (మిగతా 8లో..)



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు రామ్‌బాయ్

భారతీయుల ఐక్యతపైనే దేశ భవిష్యత్


- గుజరాత్ రాజ్యసభ సభ్యుడు మొకారియా రామ్‌భాయ్

కామారెడ్డి టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): భారతీయుల ఐక్యతపైనే దేశభవిష్యత్ ఆధారపడి ఉందని గుజరాత్ రాజ్యసభ సభ్యుడు మొకారియా రామ్‌భాయ్ అన్నారు. మంగళవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత మార్చ్‌లో ఆయన పాల్గొన్నారు. జీవదాన్ పాఠశాల ప్రాంగణం నుంచి నిజాంసాగర్ రోడ్డుమీదుగా ఇందిరాగాంధీ స్టేడియం వరకు ఐక్యత మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న రాజ్యాలుగా విడిపోయి ఉన్న భారతదేశాన్ని ఒక్కటిగా చేసి దేశానికి ఒక మహోన్నతమైన రూపాన్ని ఇచ్చిన మహనీయుడు సర్దార్‌పటేల్ అని అన్నారు. భారతదేశం ఎన్నో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరలించడంలో ఆనాటి మహనీయుల పాత్ర ప్రశంసనీయమైందని అదే ఆదర్శాన్ని నేటి మన ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్, యువజన విభాగం అధికారి శైలి బెల్లాల్, డీఈవో రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ జనార్ధన్, జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి రంగవెంకటేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా స్థాయి పూర్వ ప్రాథమిక బోధకుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 70 ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం పూర్వ ప్రాథమిక విద్యను అధికారికంగా ప్రారంభించడం జరిగిందని, ఈ పాఠశాలల్లో బోధకులు, ఆయాలను కూడా నియమించామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన పూర్వ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం వాటిలో ఫర్నిచర్, క్రీడా పరికరాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలో విద్యార్థులను ఆకర్షణీయంగా నిలిచేవిధంగా రంగురంగులతో గదులను పేయింటింగ్ వేయించడం జరుగుతుందని, నూతనంగా ఎంపికైన బోధకులు పూర్తిస్థాయి ఆసక్తితో విద్యార్థులను ఆటపాటలతో ఆడిస్తూ నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, అకాడమి అధికారి వేణుగోపాల్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి నాగవేందర్, రిసోర్స్‌పర్సన్ నర్సింగ్‌రావు, హరిప్రసాద్, లింబాద్రి, నవీన్, ప్రశాంత్, భవాని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్

పారిశుధ్య పనులను నిర్వహించాలి

పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రామారెడ్డి రోడ్డులో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించి చెత్త ఉండకుండా వెంటనే శుభ్రత పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఇంటింటి చెత్తను ప్రతీరోజు సేకరించాలని, ఎక్కడైన చెత్త పేరుకుపోకుండా రోజువారి పర్యవేక్షణ చేయాలని, ఆసుపత్రులు, రహదారులు, ప్రజలు రాకపోకలు చేసే ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలని అన్నారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయకుండా పౌరుల ఆరోగ్యం, శుభ్రమైన పర్యావరణం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలంటూ, స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధన కోసం మున్సిపాలిటీ పూర్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల మొండి వైఖరి వీడాలి

కామారెడ్డి టౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల మొండి వైఖరి వీడాలని బీసీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు, కుంబాల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ద్రోహుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కపట ప్రేమని చూపుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తీసుకువచ్చిన జీవో 9ని రద్దు చేసి 46జీవోను తీసుకురావడం బీసీలను నమ్మించి మోసం చేయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పోరాటాలు చేయని అగ్రవర్ణాలకు వత్తాసు పలికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు 10శాతం పెంచి 60శాతం ఉన్న బీసీల పట్లమొండి వైఖరి ప్రదర్శిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగ సవరణ ద్వారా చట్టబద్ధత కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. పార్టీ గుర్తులేని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని కాంగ్రెస్, బీజేపీలు మోసం చేస్తున్నాయని చట్టబద్ధమైన రిజర్వేషన్‌లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాకలి రాజయ్య, కొత్తపల్లి మల్లన్న, హాజీజ్, రాజీవ్, వడ్ల సురేష్, బాబా, ప్రవీణ్, కృష్ణ, నర్సింలు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంసాగర్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

జోరందుకున్న ఊరు పోరు

- మద్నూర్ మండలంలో ఇప్పటికే ప్రధాన పార్టీల సమావేశాలు పూర్తి



7

క్రైం సమాచారం

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నందిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాతూర్‌లో నివాసం ఉంటున్న పల్లికొండ మేఘన ఆలియాస్ ధనలక్ష్మి(30) అనే వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి.శ్యామ్‌రాజ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మేఘనకు నందిపేటకు చెందిన సతీష్‌తో 9 ఏళ్ల క్రితం వివాహమైంది. పిల్లలు పుట్టకపోవడంతో ఆమెను భర్త సతీష్, అత్త రాజమణి వేధించేవారు. దీంతో మనస్థాపం చెందిన మేఘన సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుంది. మృతురాలి తండ్రి డొంకేశ్వర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఏర్రోళ్ల పోశెట్టి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భర్త హత్య.. భార్యలకు రిమాండ్

భీమ్‌గల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవక్కపేట్‌లో భర్తపై పెట్రోల్ పోసి హత్య చేసిన ఇద్దరు భార్యలను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సత్యనారాయణగౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. దేవక్కపేట్‌కు చెందిన మలావత్ మోహన్ తాగుడుకు బానిసై నిత్యం ఇద్దరు భార్యలు సంగీత, కవితను వేధించేవాడు. అది భరించలేక సోమవారం ఉదయం ఇంటిఆవరణలో నిద్రపోతున్న మోహన్‌పై వారు పెట్రోల్ పోసి నిప్పంటించడంతో అక్కడిక్కడే మృతిచెందారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. పథకం ప్రకారమే హత్య చేసినట్లు అంగీకరించారు. పోలీసులు నిందితులిద్దరిని మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

కారుకు నిప్పంటించిన దుండగులు

ధర్పల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో సబ్ స్టేషన్ వద్ద పార్కింగ్ చేసి ఉంచిన కారును గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించగా పూర్తిగా కాలిబూడిదైంది. రెండు నెలల వ్యవధిలో నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు తాజాగా గ్రామానికి చెందిన చెలిమెల రంజిత్‌కు చెందిన కారును గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. పార్కింగ్ చేసి ఉంచిన వాహనానికి నిప్పంటించడంతో పరిసర ప్రాంతంలో ఉన్న గ్రామస్థులు యజమానికి ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌హెచ్‌వో కళ్యాణి సంఘటనాస్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

ఇందల్వాయి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా అమర్లబండకు చెందిన దత్తురావు, ఆరేపల్లికి చెందిన మల్లేష్ పట్టుబడడ్డారని ఎస్సై సందీప్ తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చగా జుడిషియల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి అహ్మద్ 7 రోజుల జైలు శిక్ష విధించినట్లు వివరించారు.

ముప్కాల్: మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన కేసులో ఒకరికి ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గంగాధర్ 4రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు. బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన మారుతి నాగరావును కోర్టులో హాజరుపర్చగా ఆయనకు సాధారణ జైలుశిక్ష విధించారన్నారు.

సుభాష్‌నగర్: మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురికి జైలు శిక్ష, 18 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపారు. మంగళవారం 25 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపర్చగా.. 18 మందికి రూ.10వేల చొప్పున జరిమానా, ఏడుగురికి వారం జైలు శిక్ష విధించారన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి సెకండ్‌క్లాస్ మెజిస్రెట్ గట్టు గంగాదర్ మంగళవారం జరిమానా విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆర్మూర్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించగా మామిడిపల్లికి చెందిన శ్రీనివాస్, పట్టణానికి చెందిన రాజన్న, వన్నెల్(కే)కు చెందిన రాజేశ్వర్, సత్తుపల్లికి చెందిన అజయ్, లక్కోరాకు చెందిన వెంకటరమణ మద్యం తాగి పట్టుబడ్డారన్నారు.వారికి కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి ఒక్కొకరికి రూ.10 వేల జరిమానా విధించారని వివరించారు.

భార్యకు వేధింపులు.. భర్తపై కేసు

బీర్కూర్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరాపూర్‌కు చెందిన ఓ వివాహితను తన భర్త అదనపు కట్నం కోసం తీవ్రంగా వేధిస్తున్నాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఏడేళ్ల క్రితం గోపాల్‌పేట్‌కు చెందిన జగపతికి వీరాపూర్‌కు చెందిన మహిళతో వివాహమైంది. రెండేళ్లుగా అదనపు కట్నం కోసం జగపతి తన భార్యను వేధిస్తున్నాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించగా.. జగపతిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో ఇద్దరి రిమాండ్

బీర్కూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో ఇద్దరిని రిమాంబ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మండలకేంద్రంలో ఈనెల 17న సంజీవ్ ఇంట్లో చోరీ జరిగింది. నాలుగున్నర తులాల బంగారు, 13తులాల వెండి ఆభరణాలు, రూ.2.50లక్షల నగదును చోరీ చేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలు, బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. దీంతో చోరీ చేసినట్లు అంగీకరించడంతో వారిని రిమాండ్‌కు తరలించారు.



రెడ్ సిగ్నల్ పడినా ఆగకుండా వెళ్తున్న వాహనదారులు

- ఆర్మూర్‌లో వాహనదారుల ఇష్టారాజ్యం
- రెడ్ సిగ్నల్ ఉన్నా ఆగని వైనం
- తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

మనల్ని ఎవడ్రా ఆపేది..!

పెర్కిట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రంగా పెరిగిపోతోంది. పట్టణంలోని మామిడిపల్లి, అంబేద్కర్ చౌరస్తా, దొండి మెడికల్ కూడళ్ల వద్ద వాహనదారులు నిబంధనలు పాటించకుండా నేరుగా వెళ్తున్నారు. ఆ సమయంలో మరోవైపు నుంచి వాహనాలు వచ్చినప్పుడు వాహనాలు ఢీకొనడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ఎవరో ఒకరు గాయపడుతూనే ఉన్నారు. పట్టణంలోని కూడళ్ల వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ కెమెరాలు పనిచేయక పోవడం, ట్రాఫిక్ పపోలీసులు లేకపోవడంతో వాహనదారులు నిబంధనలు పాటించడం లేదు.

సీసీ కెమెరాలుంటే జర భయం..

వాహనదారులు రెడ్ సిగ్నల్ పడినప్పుడు ఆగకుండా వెళ్తున్నారు. సిగ్నల్స్ వద్ద కెమెరాలు పనిచేసినట్లయితే ఆగకుండా వెళ్లిన వారికి జరిమానా విధించే అవకాశం ఉంటుంది. కానీ పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఈ విషయం తెలిసిన వారు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. పట్టణంలో పెరుగుతున్న వాహనాలు, ట్రాఫిక్‌తో పాదచారులు, వాహనదారులు రోడ్డుకు ఒకవైపు నుంచి మరొక వైపు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటే వాహనదారులు అదుపులో ఉంటారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోజూ ఇబ్బందులు పడుతున్నాం..

పట్టణంలో సోమవారం, బుధవారం మార్కెట్, వారాంతంలో ట్రాఫిక్ మరీ ఎక్కువవుతోంది. ఒక చోటు నుంచి మరొక చోటికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ట్రాఫిక్ పోలీసులుంటే వాహనదారులు అదుపులో ఉంటారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- అమర్‌నాథ్, స్థానికుడు

త్వరగా సమస్యను పరిష్కరిస్తాం



పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయని సందర్భంలో వీలైనంత త్వరగా హైదరాబాద్ నుంచి టెక్నీషియన్‌ను పిలిపించి బాగుచేయిస్తున్నాం. ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బంది తక్కువగా ఉండడం వల్ల కొన్ని ప్రాంతాల్లో పర్యవేక్షించలేకపోతున్నాం. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. సిగ్నల్స్ వద్ద సీసీ కెమె రాలను ఏర్పాటుచేసే విషయంలో పై అధికారులకు తెలియజేశాం. వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తాం. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- రఘుపతి, ట్రాఫిక్ ఎస్సై, ఆర్మూర్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శ్రీనివాస్

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

రెంజల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రజలుప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని నీలా గ్రామంలో ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ స్వేచ్ఛాయుతంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎస్సై చంద్రమోహన్, పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిధులు వచ్చేశాయ్..!

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- కాల్వల మరమ్మతులకు నిధుల మంజూరు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

డొంకేశ్వర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పంటల సాగుకు నీరందించే కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని అక్టోబరు 31న 'ఆంధ్రజ్యోతి'లో 'కాల్వ బాగు చేస్తేనే చివరికి నీరు' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు ప్రతిపాదనలు పంపగా.. రూ.48 లక్షల నిధులు మంజూరు చేశారు. వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ కూడా పూర్తవుతుందని డీఈఈ రవికుమార్ తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తి అవగానే మూడు నెలల్లో కాల్వలకు మరమ్మతులు చేపడతామన్నారు. మారంపల్లి స్టేజ్ 2 నుంచి 5కిలోమీటర్లు సీసీ కాలువతో పాటు కాల్వలో పేరుకుపోయిన చెట్లను తొలగించనున్నారు.

రోడ్ల పనులు షురూ

ఆలూర్, నవంబరు25(ఆంధ్రజ్యోతి): మండలంలోని గగ్గుపల్లి, దేగాం గ్రామంలో కాంగ్రెస్ నేతలు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరయ్యాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ముత్యంరెడ్డి, రామాగౌడ్, ప్రభాకర్, మల్లేష్, సాయన్న, గంగాధర్, పద్మరావు, ఆకాష్, శశి సాయన్న, పెద్ద రాజన్న, శంకర్, సురేష్ తదితరులున్నారు.

రూ.6.33 కోట్ల వడ్డీ రాయితీ

- మహిళా సంఘాలకు పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ అంకిత్



మహిళా సంఘాల సభ్యులకు రాయితీ చెక్కును అందజేస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్, అధికారులు

మోర్తాడ్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ నియోజకవర్గంలోని మహిళా స్వయం సంఘాలకు రూ.6.33 కోట్ల విలువైన వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ తెలిపారు. మండల కేంద్రంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల రాయితీని అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, స్త్రీలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారని పేర్కొన్నారు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో మహిళా సంఘ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం వంటి ఎన్నో పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేశారన్నారు. ఒక్కప్పుడు నామమాత్రపు రుణాలు అందేవని ప్రస్తుతం ఒక్కో సంఘానికి రూ.20లక్షలకు పైగా రుణాలు ఇస్తున్నామన్నారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వీటిని కూడా మహిళలు చక్కగా నిర్వహిస్తున్నారని ప్రసంసించారు. కార్యక్రమంలో డీపీఎం రాజేశ్వర్, ఎంపీడీవో తిరుమల, ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చెన్న, ఏఎంసీ డైరెక్టర్లు మహిపాల్, నజీద్, ముత్యాల రాములు, ఐకేపీ ఏపీఎంలు శ్యాం, మాణిక్యం, గంగాధర్, కిరణ్, సమీరా, గంగారాం, గంగరాజు, హిమబాల, సీసీలు పడకల శ్రీనివాస్, సంతోష్‌కుమార్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



వడ్డీ రాయితీ చెక్కు అందజేస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

అతివలు ఉన్నతంగా నిలవాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల రాయితీని పంపిణీ చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మహిళలు తీసుకున్న రుణాలకు వడ్డీ లేని రాయితీలను అందించామని మహిళా సంఘాల జిల్లా అధికారిణి సంధ్యరాణి తెలిపారు. జిల్లాలో 19,026 సంఘాలకు రూ.23.25 కోట్ల రాయితీని అందజేసినట్లు వివరించారు. ఆర్మూర్ నియోజకర్గంలో 3180 సంఘాలకు రూ.3.25 కోట్ల రాయితీ వచ్చిందన్నారు. సంఘ సభ్యులు రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత వారి ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



రామన్నపేట్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

వేల్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామన్నపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు పలకరించుకుంటూ వారి కుటుంబాల యోగక్షేమాలను తెలుసుకుని ఉల్లాసంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రామోజీరావ్, శంకర్, ప్రస్తుత హెచ్‌ఎం శివాజీని సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు చేయూతగా రూ.3లక్షలను అందజేశారు.

స్వేచ్ఛాయుతంగా ఓటేయాలి

జక్రాన్‌పల్లి , నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటుహక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని డిచ్‌పల్లి సీఐ వినోద్ సూచించారు. మంగళవారం మండలంలోని మనోహరాబాద్‌లో ఎస్సై జి.మహేష్ కలిసి పర్యటించారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ఓటేయాలన్నారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు పంపిణీ, ఓటర్లను బెదిరించడం, గుంపులుగా తిరిగి ఉద్రిక్తత సృష్టించడం, ప్రత్యర్థులపై దాడులకు దిగితే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతామని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు వ్యాప్తి చేయడం చట్టవిరుద్ధమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిచ్‌పల్లి సీఐ వినోద్

అభివృద్ధిలో బాన్సువాడది మొదటిస్థానం

ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సొసైటీ సబ్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మోస్రా,నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంటుందని ప్రభుత్వ వ్యవసాయశాఖ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి చందూర్ మండల కేంద్రంలోని చెరువులో ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం మేడిపల్లిలో సొసైటీ గోదాం, లక్ష్మాపూర్‌లో సొసైటీ సబ్ సెంటర్ భవనాలను ప్రారంభించారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో నీలావతి, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ, కర్థం సాయిరెడ్డి, చందూర్, మోస్రా, వర్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.







బోధన్‌లో జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్, ఇన్‌స్పైర్‌లో మాట్లాడుతున్న డీఈవో అశకోక్ - రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు - రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థులు

సృజన వెలికితీతకే వైజ్ఞానిక ప్రదర్శన

- బోధన్‌లో అలరించిన సైన్స్ ఫెయిర్
- 520 ప్రాజెక్టులు తయారుచేసిన విద్యార్థులు
- విద్యార్థులకు డీఈవో అశోక్ సందేశం



రాష్ట్రస్థాయి బహుమతి అందుకుంటున్న మాక్లూర్ పాఠశాల బృందం

బోధన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైజ్ఞానిక ప్రదర్శనలతో సాంకేతికత వృద్ధి చెందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని విజయమేరి పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్, ఇన్‌స్పైర్ ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ప్రేరణ కలిగిస్తూ భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్, విద్యాశాఖ అధికారి నాగయ్య, రాజి మంజూషలతో మండలాల విద్యాధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఎదురయ్యే ప్రధాన సమస్యలన్నింటికి ఆధునిక పరిజ్ఞానంతో పరిష్కారం చూపించవచ్చని పలువురు విద్యార్థులు చాటి చెప్పారు. రహదారి ప్రమాదాలు నివారించేందుకు వాహనాలకు ఆటోమెటిక్ బ్రేక్ సిస్టం, నగరాలలో స్మార్ట్ పార్కింగ్, వ్యవసాయంలో కీటకాల ముప్పును నివారించేందుకు సోలార్ ప్రాపర్, వరదల వేళ విద్యుత్‌కు గురవ్వకుండా తీసుకోవాల్సిన సాంకేతిక పరిజ్ఞానం, విద్యుత్ ఆదా చేసేలా స్మార్ట్ సిటి ప్రణాళికలు ఇలా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఔరా అనిపించాయి. సైన్స్‌ఫెయిర్, ఇన్‌స్పైర్ ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన 520 వైజ్ఞానిక ప్రదర్శనలు ఉన్నాయి. సుస్థిర అభివృద్ధి, లాభాదాయకమైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగించే సాధనలు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకర ఆహారం వంటి వివిధ అంశాలపై ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించారు.

కాలుష్యం లేకుండా గ్రావెటీ కార్



ప్రజలు కాలుష్యం బారిన పడకుండా భూమిలోని అయస్కాంతంతో గ్రావిటీ కారును తయారుచేశారు ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. డీజీల్, గ్యాస్ కాకుండా గ్రావెటీ కార్లను రూపొందిస్తే రూపొందిస్తే కాలుష్యాన్ని నియంత్రించవచ్చని విద్యార్థులు జే.అంజని, ఎం.గాయత్రి తెలియజేశారు.

- ప్రాజెక్ట్ ప్రదర్శన, యూపీఎస్ ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఆధునిక టెక్నాలజీ పైజా ఎలక్ట్రిసిటీ



ఆధునిక టెక్నాలజీ పైజా ఎలక్ట్రిసిటీ పరిజ్ఞానంతో ఇంట్లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించవచ్చని, దీంతో అనేక లాభాలు ఉంటాయని విద్యార్థులు అక్షర, రుతిక తెలిపారు. విద్యుత్‌తో ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చన్నారు. వరదల వల్ల ప్రమాదాలు చోటు చేసుకోకుండా అరికట్టవచ్చని ప్రదర్శనలో వివరించారు.

- డిచ్‌పల్లి పాఠశాల విద్యార్థులు

రెయిన్ సెన్సార్ క్లాత్ ప్రొడెక్టర్



నీటి సంరక్షణ, నిర్వహణపై మోస్రా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ వైజ్ఞానిక ప్రదర్శనలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రెయిన్ సెన్సార్ క్లాత్ ప్రొడెక్టర్ ద్వారా నీటి సంరక్షణ నిర్వహణ గురించి వివరించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యార్థినులు అక్షయ, స్వాతి వివరించారు.

- మోస్రా విద్యార్థులు

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో రామకృష్ణ

డొంకేశ్వర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ రామకృష్ణ సూచించారు. మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ పోటీలను 2రోజులపాటు నిర్వహించనున్నారు.విజేతలను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయికుమార్, గంగారెడ్డి, సాయిలు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అందించాలి

కోటగిరి,నవంబరు25(ఆంధ్రజ్యోతి): చిన్న రైతులకు ఎలాంటి లింకులు లేకుండా ఎరువులు అందించాలని పోతంగల్ మండల రైతులు కోరారు. పోతంగల్ రైతు వేదికలో మంగళవారం ఏఈవో సుప్రియకు వినతిపత్రం అందజేశారు. పోతంగల్ విశాల పరపతి సంఘం ఆధ్వర్యంలో ఎరువులు విక్రయిస్తూ లింకు పెట్టడం రైతులకు మరింత భారం అవుతుందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు ఎలాంటి లింకు లేకుండా ఎరువులు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భజరంగ్ హన్మాండ్లు హన్మాండ్లు, సాగర్, దత్తు తదితరులున్నారు.

సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ

భీమ్‌గల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బోధన్‌లో నిర్వహించిన జిల్లా స్థా యి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థిని మోడల్ బెస్ట్ ఆన్ గ్రీన్ ఎనర్జీ అనే అంశంలో రెండో బహుమతి సాధించింది. దీంతో విద్యార్థినిని, గైడ్ శ్రీనివాస్, సైన్స్ ఎగ్జిబిషన్ ఇన్‌చార్జి స్వర్ణను పాఠశాల అధ్యక్షుడు బసంత్‌రెడ్డి, ఏవో నర్సారెడ్డి అభినందించారు.



చేప పిల్లలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

రెంజల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మత్స్యకారులకు చేప పిల్లలను అందజేశారు. సుమారు 3 లక్షల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో రవీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, యూత్ కాంగ్రెస్ బోధన్ అసెంబ్లీ అధ్యక్షుడు కార్తీక్ యాదవ్, మండల అధ్యక్షుడు గైని కిరణ్, శ్రీను, రవి, వెంకటి, షబ్బీర్, అసాని అనిల్, ఇందిరా, సాయాగౌడ్, గంగాధర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అబ్బోల్ల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సంఘం నిర్మాణ పనులకు భూమిపూజ



సంఘం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పిట్లం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక బేడ బుడగ జంగం కాలనీలో మంగళవారం ఎంపీ నిధులతో నిర్మించిన బేడ బుడగ జంగం సంఘం భవన నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. పార్టీ కిసాన్ సెల్ అధ్య క్షుడు మాట్లాడుతూ.. బేడ బుడగ జంగం కాలనీలో గతంలో నిర్మించిన సంఘ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని పూర్తికూల్చివేసి, అదే స్థలంలో రూ.10లక్షల ఎంపీ నిధులతో సంఘం నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. తొలి విడుతలో విడుదలైన రూ.5 లక్షలతో పనులు ప్రారంభించామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు హనుమాండ్లు, విండో చైర్మన్ శపథం రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు చంద్రశేఖర్, ఇమ్రోజ్, శివ, మోయిన్, సూరత్ రెడ్డి, రవి, దయానంద్, కాలనీవాసులు నాయకులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం



బీర్కూర్‌లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

బీర్కూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని లయన్స్ భవనంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో 50 మందికి పైచిలుకు కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించారు. గ్రామస్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మోతెబిందు ఉన్నవారికి బోధన్ లయన్స్ ఆస్పత్రికి, మధుమేహం ఉన్నవారికి బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు సతీష్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, లయన్స్ సభ్యులు విఠల్, రషీద్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కానుకగా ఇందిరమ్మ చీరలు



మేనూరులో చీరలు పంపిణీ చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు

మద్నూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరిట మహిళలకు కానుకగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరాస్ సాయిలు అన్నారు. మంగళవారం మండలంలోని మేనూర్ గ్రామంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం మేరకు ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం ఆనవాయితీ అని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరిట ఇందిరమ్మ ఇళ్లు, పొదుపు సంఘాలలో సభ్యులకు వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు యూనిఫాంలు కుట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, నాయకులు హనుమాండ్లు స్వామి, సంగయ్యప్ప ఉన్నారు.

పట్టుబడిన ఇసుక వేలం



డోంగ్లి మండలంలో ఇసుక వేలం వేస్తున్న అధికారులు

మద్నూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా రవాణా చేస్తూ పట్టుబడిన ఇసుకను మంగళవారం డోంగ్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిబాబా ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. వేలం పాటలో లింబూర్ గ్రామానికి చెందిన పటాన్ హబీబ్ ఖాన్ రూ.50,100 వేలంలో దక్కించుకున్నట్లు ఆర్ఐ సాయిబాబా వెల్లడించారు. ఈ వేలం పాటలో మద్నూర్, డోంగ్లి మండల ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలని నిరసన



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న యువకుడు

బీర్కూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన బెల్కొని రవి తమ గ్రామంలో రోడ్డు పనులు చేపట్టడం లేదని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బరంగ్ ఏడ్గి దాబా నుంచి గ్రామం లోపలి వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైందన్నారు. దీంతో గ్రామ ప్రజలు గుంతల్లో పడి తీవ్రంగా గాయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు చేపట్టడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆలయంలో వసతుల కల్పనకు కృషి చేస్తా



ఆలయ స్వాగత తోరణాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి

వేల్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్‌లోని పెద్దమ్మ ఆలయంలో వసతుల కల్పనకు తవనంతు కృషి చేస్తానని డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్‌లోని పెద్దమ్మ తల్లి మందిరానికి తన సొంత నిధులతో నిర్మించిన స్వాగత తోరణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతుల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు భక్తిభావంతో కలిగి ఉంటు ప్రతీరోజు తమ ఇష్టదైవాన్ని కొలిస్తే మనశాంతి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



జోరందుకున్న ఊరు పోరు

▸▸ మద్నూర్ మండలంలో ఇప్పటికే ప్రధాన పార్టీల సమావేశాలు పూర్తి

మద్నూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలో పంచాయతీ పో రు వేడెక్కుతుంది. తాజాగా వచ్చిన రిజర్వేషన్లతో గ్రామ రాజకీయాలు కొత్త మలుపులు తిరిగాయి. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని 21 గ్రామ పంచాయితీలలో 11 జనరల్ రాగా ఐదు స్థానాలు బీసీలకు, మరో 5 ఎస్సీలకు కేటాయించారు. డోంగ్లి మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో ఏడు స్థానాల్లో జనరల్, మూడు స్థానాలను బీసీలకు కేటాయించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ సమావేశాలు పూర్తి..

ఉమ్మడి మద్నూర్ మండలంలోని మద్నూర్, డోంగ్లి మండలాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాలు నిర్వహిం చి దిశానిర్దేశం చేశారు. దీంతో ఆయా పార్టీల నాయకులు క్షేత్రస్థాయిలో పరోక్ష ప్రచారం మొదలుపెట్టారు. బీజేపీ నుంచి ఎంపీ బీబీపాటిల్, మాజీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార సైతం క్షేత్రస్థాయిలో స్థానాలు గెలుపొందేలా కార్యకర్తలను ఉత్సాహ పరుస్తున్నారు. ఇక గతంలో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా సేవలందించిన గంగారాం ప్రస్తుతం బీజేపీలో చేరడం కొంతవరకు బీజేపీకి కలిసివచ్చే అంశమే. ఆయన వర్గం ఎంతో కొంత తోడ్పాటునందిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

గెలుపే లక్ష్యంగా..

ప్రభుత్వం ఏకగ్రీవ సర్పంచులను ఎన్నుకుంటే రూ.10 లక్షల నజరానా ఇస్తామని ప్రకటించ డంతో ఆయా గ్రామాలలో ముఖ్యమైన వారితో సమావేశాలు నిర్వహించి ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకునేలా ప్రయత్నాలు ముమ్మరంగా జరుగు తున్నాయి. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రస్తుతం విదేశాల్లో ఉండటంతో ఆ పార్టీ నాయకులు ఆయా గ్రామాలలో తిరిగి కార్యకర్తలకు ఉత్తేజ పరుస్తున్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్ స్థానాలు గెలుచుకోవాలని నిర్దేశం చేశారు. గతంలో ఏకగ్రీ వంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులు ఆయా గ్రామాల్లో మళ్లీ ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నా లను ముమ్మరంగా చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన తొలగింపుతో అనేకమందికి మళ్లీ అవకాశాలు లభించాయి. ఇన్ని రోజులు జెండా పట్టుకొని నేతలను గెలిపించడం నాయకులను కార్యకర్త లను సమన్వయం చేయడంలో మునిగిన వారికి ఇప్పుడు పోటీ చేసే అవకాశం రావడంతో గ్రామాల్లో ఆశావహుల సంఖ్య పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీల నుంచి పోటీలో నిలబెట్టే అభ్యర్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జక్రాన్‌పల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అండర్- 14 ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు కలిగోట్, పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏ.నిత్యశ్రీ, పి.రోహిత్, దీక్షిత ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాదగిరి మంగళవారం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో బుధవారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటా రని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్త మ చారి, సురేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యా యులు యాదగిరి, శ్రీనివాస్, ఆ గ్రామాల వీడీసీ సభ్యులు అభినందించారు.



దీక్షిత

ఆర్మూర్: ఆ ర్మూర్ మండలం మగ్గిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయురాలు హరిత, వ్యాయామ ఉపాధ్యాయుడు మధు తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన హిమప్రియ, రిషిక, ప్రణీత రాష్ట్రస్థా యి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి పెద్దపల్లిలో జరగ నున్న పోటీలలో వీరు పాల్గొంటారన్నారు.

ముప్కాల్: బాల్కొండ ఆదర్శ పాఠశాల విద్యార్థి హర్షిత్ అండర్- 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపి కైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు ముత్తెన్న తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీ లలో హర్షిత్ పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కలిగోట్ విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎమ్ పురుషోత్తమాచారి



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మగ్గిడి పాఠశాల విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్ఎం హరిత

వివేకానంద విగ్రహావిష్కరణ

ఏర్గట్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం స్వామి వివేకానంద విగ్రహాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి ఆవిష్కరించారు. విగ్రహదాత జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ.. ఏర్గట్ల మండలంలోని యువజన సంఘాల సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, స్వామి వివేకానంద స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో పన్నాల నర్సారెడ్డి, బద్దం లింగారెడ్డి, ముస్కు మోహన్, దండెవోయిన సాయికుమార్, మునిమానిక్యం అజయ్, గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



వివేకానంద విగ్రహావిష్కరణలో పాల్గొన్న యూత్ సభ్యులు, నాయకులు



రామకృష్ణను సన్మానిస్తున్న నాయకులు

నగర అధ్యక్షుడికి సన్మానం

జక్రాన్‌పల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బొబ్బిలి రామకృష్ణను మంగళవారం జక్రాన్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బొబ్బిలి రామకృష్ణను శాలువతో సత్కరించారు. పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు స్వామి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అభిలాష్, ఉపాధ్యక్షుడు ప్రణయ్ పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి కుటుంబం చెంతకు

కమ్మర్‌పల్లి, నవంబరు: 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హాసకొత్తూర్‌కు చెందిన గిరిజన యువకుడు బుక్యా ఈశ్వర్ నెలక్రితం కువైట్‌లో అదృశ్యమవగా ఎట్టకేలకు సోమవారం రాత్రి స్వగ్రామానికి చేరుకున్నాడు. ఉపాధి నిమిత్తం కువైట్‌లో పనిచేస్తున్న ఈశ్వర్ ఇంటికి వస్తున్నట్లు మొదట కుటుంబీకులకు సమాచారం అందింది. ఆ తర్వాత ఇంటికి రాకపోవడంతో అతడి భార్య సుగుణ, కుటుంబీకులు ఈ నెల 11న గ్రామానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సునీల్ కుమార్ సహకారంతో హైదరాబాద్‌లోని ప్రవాస ప్రజావాణి ఇన్‌చార్జ్ ప్రణాలిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ భీమ్‌రెడ్డిలను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై కువైట్‌లోని ఎంబసీ అధికారులతో మాట్లాడగా ఈశ్వర్ అక్కడి పోలీసుల ఆధీనంలో ఉన్నట్లు గుర్తించి అక్కడి అధికారులతో మాట్లాడి ఈశ్వర్ మతిసరిగాలేకపోవడంతో తప్పిపోయినట్లు చెప్పి ఎట్టకేలకు స్వదేశం రప్పించారు.



కుటుంబసభ్యులతో బుక్యా ఈశ్వర్

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడి ఎన్నిక



తాడ్వాయి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఆకిటి రవీందర్ రెడ్డిని నియమించినట్లు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా బిక్షంగౌడ్‌ను నియమించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, ఉపాధ్యాయులకు ఆకిటి రవీందర్ ధన్య వాదాలు తెలిపారు.



ఆలూర్‌లో మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

వందశాతం సబ్సిడీతో గంగపుత్రులకు చేపపిల్లల పంపిణీ

ఆలూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలకు గంగపుత్రుల అభ్యున్నతే లక్ష్యంగా చేసుకొని చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు, నాయకుల ఆధ్వరంలో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు వందశాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జీవన అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చేపల పెంపకం ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం కావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో చేప పిల్లలను వదిలి ఉత్పాదకతను పెంచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బోనాల ఉత్సవాలు

- హాజరైన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నందిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుకా మాత ఏల్లమ్మ బోనాల పండుగ ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. మూడు రోజులుగా ప్రతీ రోజు గౌడ కులస్తులు డప్పు వాయిద్యాలతో బోనాల ఊరేగింపులు నిర్వహించారు. చివరి రోజు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బోనాల పండుగను పెద్ద ఎత్తున్న నిర్వహించిన గౌడ సంఘం ప్రతినిధులను, సభ్యులను అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో జరిగింది. వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



నందిపేటలో బోనాలను ఊరేగిస్తున్న గౌడ కులస్థులు

బాన్సువాడ నుంచి కామారెడ్డికి డీలక్స్ బస్సు ప్రారంభం

బాన్సువాడటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ నుంచి కామారెడ్డికి కొత్తగా డీలక్స్ బస్సు సర్వీసును ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ రవికుమార్ తెలిపారు. ఈ సర్వీసు బాన్సువాడ నుంచి ఉదయం 5.15 గంటలకు, 9.00 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం 4.15 గంటలకు బయలుదేరుతుందన్నారు. తిరిగి కామారెడ్డి నుంచి బాన్సువాడకు ఉదయం 7.15 గంటలకు, 10.45 గంటలకు, మధ్యాహ్నం 2.15 గంటలకు, సాయంత్రం 6 గంటలకు వస్తుందన్నారు.

5వ రోజు డిగ్రీ పరీక్షలు ప్రశాంతం

సుభాష్‌నగర్, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో 5వ రోజు డిగ్రీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 1వ, 3వ, 5వ, 4వ, 6వ సెమిస్టర్ పరీక్షలు 30 పరీక్షా కేంద్రాలలో నిర్వహించారు. ఉదయం జరిగిన పరీక్షలకు 5786 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 5537 మంది విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 5070 మంది హాజరుకావాల్సి ఉండగా 4618 మంది హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్ తెలిపారు.

టీజీఎన్‌పీడీసీఎల్‌లో ఏఈల బదిలీలు

సుభాష్‌నగర్, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి): టీజీఎన్‌పీడీసీఎల్ నిజామాబాద్ సర్కిల్ పరిధిలో బదిలీల పరంపర కొనసాగుతుంది. 2 రోజులుగా ఎస్ఈ, డీఈ, ఏడీఈలను బదిలీ చేస్తూ వరంగల్ సీఎండీ కర్నాటి వాసు ఉత్తర్వులు జారీచేశారు. తాజాగా ఏఈలను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. మోపాల్ ఏఈగా పనిచేస్తున్న నాగ శర్వాణి హెచ్‌టీ మీటర్స్ నిజామాబాద్‌కు బదిలీ చేశారు. దేగాం ఏఈగా పనిచేస్తున్న శ్రావణ్‌కు ఆర్మూర్ కన్‌స్ట్రక్షన్ ఏఈగా, పెర్కిట్ సబ్ డివిజన్‌లో సబ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రూప్ సాయిని ధర్పల్లి ఏఈగా, నిజామాబాద్ ఎస్‌పీఎంలో పనిచేస్తున్న కాశీనాథ్‌ను నిజామాబాద్ కన్‌స్ట్రక్షన్ ఏఈగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ



బోనాల పండగలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

జక్రాన్‌పల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలిగోట్ గ్రామంలో ఎన్ఆర్ఐ సత్యంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ బోనాల పండగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కు మార్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. నిజామాబాద్ రూరల్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు డా.భూప తిరెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మానాల మోహన్‌రెడ్డి, రత్నాకర్ గౌడ్, గడుగు గంగాధర్, కేశ వేణు కలిసి వేర్వేరుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, గౌడ సంఘం సభ్యులు, కలిగోట్ గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా గజ్జెలమ్మ జాతర ఉత్సవాలు



మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

రుద్రూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో మంగళవారం గజ్జెలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్థానిక హనుమాన్ ఆలయం వద్ద గజ్జెలమ్మ రథాన్ని ముస్తాబు చేసి డప్పు వాయిద్యాలతో గజ్జెలమ్మ తల్లి ఆలయం వద్దకు తీసుకెళ్లారు. అంతకు ముందు గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు భక్తులు ఆయా గ్రామాల ప్రజలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం భక్తులు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. ఆలయం వద్ద పోతురాజుల విన్యాసాలు అలంరింపజేశాయి. గ్రామ కమిటీ అధ్యక్షుడు రెంజర్ల గంగారాం, కార్యదర్శి గంగలి రాములు, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, రాము, గ్రామ పెద్దలు రాములు, మంత్రి గంగారాం, మహేష్, హన్మాండ్లు, గంగాధర్, పోచయ్య, సాయిలు, నరేందర్, గగన్, సుమన్ ఉన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నవీపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నవీపేటలోని రామాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రామాలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించారు. కృష్ణ, అరవింద్ రెడ్డి, గణేష్, రాజేందర్ గౌడ్, సంజీవ రెడ్డి, ఎన్ఎన్ రెడ్డి, కాంతం రెడ్డి, రాము, నవీన్ తదితరులున్నారు.

అర్గుల్‌లో అగ్గిమల్లన్న జాతర

జక్రాన్‌పల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో మంగళవారం అగ్గిమల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం శ్రీ అగ్గిమల్లన్న పల్లకీ సేవను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులు మల్లన్న స్వామి పల్లకీకి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం మల్లన్న సిరి రథోత్సవం, జాతర, అన్నదాన కార్యక్రమం జరగనుంది. గురువారం అగ్నిగుండం, ఎల్లమ్మ కథ కార్యక్రమం ఉంటుందన్నారు. యాదవ సంఘం నాయకులు సదానంద్, భక్తులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో విద్యార్థులకు ఉపశమనం



గాంధారిలో ఫిజియోథెరపీ చికిత్సలు చేస్తున్న వైద్యులు

గాంధారి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గాంధారి మండలకేంద్రంలోని భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిబిరాన్ని ఎంఈవో శ్రీహరి, సీడీపీవో స్వరూప మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఈ థెరపీతో ఉపశమనం కలుగుతుందని, ఈ శిబిరాన్ని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్యులు స్వాతి, సీఆర్పీ పెంటయ్య, షాయద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భిక్కనూరు: మండలకేంద్రంలోని భవిత కేంద్రంలో వైద్యుడు నవీన్‌సాయి మంగళవారం దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులకు ఫిజియో థెరపీ చేయడం వలన మానసిక ఉపశమనం కలుగుతుందన్నారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ప్రతి మంగళ, గురువారం శిబిరానికి తీసుకురావాలన్నారు. ఎంఈవో రాజ్‌గంగారెడ్డి, ఐఆర్పీ మహేందర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పేట్‌సంగెం విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గాంధారి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని పేట్ సంగెం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కుమారస్వామి, పీఈటీ లక్ష్మణ్‌రాథోడ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 24న నిజామాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన దివ్య, దీపిక, అమ్ములు అద్భుత ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఇసుక మేటల పరిశీలన



ఇసుక మేటలను పరిశీలిస్తున్న అధికారులు

నిజాంసాగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మంజీరా నది పరీవాహక ప్రాంతంలో ఉన్న ఇసుక మేటలను నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల, మైన్స్ అధికారుల బృంద సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదలశాఖ ఈఈ సోలోమన్ మాట్లాడుతూ.. అచ్చంపేట, బ్రహ్మణపల్లి, ఆరేపల్లి గ్రామాల శివారుల మధ్యలో ఉన్న మంజీరా నదిలో ఈ ఏడాది నిజాంసాగర్ వరద గేట్లను విడుదల చేయడంతో భారీగా ఇసుక వచ్చిచేరింది. కాగా మంజీరా నదిలో ఇసుక మేటలు ఏ మేర ఉన్నాయో పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామన్నారు. గ్రౌండ్ వాటర్ ఏడీ సతీష్, మైన్స్ ఏడీ నగేష్, తహసీల్దార్ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



వాహనతనిఖీలు చేపడుతున్న పోలీసులు

నిజాంసాగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నాందేడ్ ఎల్లారెడ్డి రహదారిపై సుల్తాన్‌నగర్ వద్ద మంగళవారం నిజాంసాగర్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ రహదారి వెంట వెళ్లే భారీ వాహనాలతో పాటుగా ద్విచక్రవాహనాలను కూడా తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, లైసెన్స్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి బ్రీత్ అనలైజర్‌తో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలుచేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న చలాన్లను ఆన్‌లైన్‌లో కట్టించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్కౌట్



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్కౌట్ చేసిన ఎంపీడీవో

ఎల్లారెడ్డి రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మంగళవారం మార్కౌట్ చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సలీం తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ.. గ్రామంలో 2 ఇళ్లకు మార్కౌట్ చేసినట్లు తెలిపారు. గతంలో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమయ్యాయని, లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. సకాలంలో నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని పొందాలన్నారు. ఇల్లులేని నిరుపేదలకు విడతల వారీగా ఇళ్లను మంజూరుచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామాగౌడ్, గురుప్రతాప్, మల్లయ్య, సంజీవులు, గ్రామస్థులు గంగారెడ్డి, మహబూబ్, సంగారెడ్డి, రాజుయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి



సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై రంజిత్

కామారెడ్డి రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని దేవునిపల్లి ఎస్సై రంజిత్ అన్నారు. కామారెడ్డి పట్టణ శివారులోని మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి మార్గాలను ఎంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఎంచుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోగిన పంచాయతీ నగారా

(5వ పేజీ తరువాయి)

ఎన్నికలు జరగనున్నాయి.

ఇది వరకే ఖరారైన రిజర్వేషన్లు, ఓటరు జాబితా

స్థానిక సంస్థల ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రభుత్వం ఇచ్చిన విధి విధానాల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేశారు. జిల్లాలోని 532 సర్పంచ్ స్థానాల్లో ఎస్టీలకు 90 స్థానాలు రిజర్వు కాగా, ఎస్సీలకు 79, బీసీలకు 123, అన్ రిజర్వుగా 240 స్థానాలు రిజర్వు అయ్యాయి. ఇందులో మహిళలకు 242 స్థానాలు రిజర్వు అయ్యాయి. అదే విధంగా 4,656 వార్డు స్థానాలు ఉండగా ఇందులో 722 స్థానాలు ఎస్టీలకు రిజర్వు కాగా ఎస్సీలకు 732, బీసీలకు 1117, జనరల్‌గా 2,085 రిజర్వు అయ్యాయి. ఇందులో మహిళలకు 1,995 స్థానాలు రిజర్వు అయ్యాయి. అదే విధంగా పంచాయతీ మొత్తం ఓట్లు 6,39,730 ఉండగా పురుషులవి 3,07,508, మహిళలవి 3,32,209, ఇతరులవి 13 ఓట్లు ఉన్నాయి.

అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్

స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ఎన్నిక కమిషన్ షెడ్యూల్‌ను ప్రకటించింది. అయితే మంగళవారం రాత్రి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పల్లెల్లో ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. పంచాయతీల పరిధిలో ప్రభుత్వం కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులకు, పథకాలకు బ్రేక్ పడనుంది. అధికారిక కార్యక్రమాలు సైతం రద్దు కానున్నాయి. అమల్లోకి రావడంతో ఆయా శాఖల అధికారులు అప్రమత్తం అవుతున్నారు. కోడ్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఆయా గ్రామాల్లో, మండల కేంద్రాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను, పథకాలకు సంబంధించి బ్యానర్లను తొలగిస్తున్నారు. ప్రధాన కూడళ్లలోని రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగు తొడుగుతున్నారు.

వైఎస్సార్ ప్రవేశపెట్టిన వడ్డీ లేని రుణాలను..

(5వ పేజీ తరువాయి)

అధికారులు ఇలాంటి సమస్యలను పరిష్కరించి అర్హులైనా ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా చూడాలన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. అందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, ఇందిరమ్మ చీరలను తదితర వాటిని అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు పేద మహిళలకు రూ.లక్షను మహిళా సంఘం ద్వారా అందజేస్తున్నామన్నారు. ఇలా ఇప్పటి వరకు రూ.1.40కోట్లను అందించామన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి మహిళలు ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త పించన్లతో పాటుగా, పింఛన్లను పెంచే కార్యక్రమం ముున్ముందు ఉందని తమకు కొంత స మయం ఇవ్వాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డీఆర్‌డీవో సురేందర్, అసిస్టెం ట్ డీఆర్‌డీవో విజయలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాత రాజు, రాష్ట్రనాయకులు ఇలియాస్, సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, ఆయాశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని..

(5వ పేజీ తరువాయి)

ఏఎంసీ చైర్మన్ పరమేష్, తహసీల్దార్ రేణు చౌహాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, తూర్పు రాజు, లైన్ రమేష్, బాల్‌రాజు, బాబ, తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన..

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డి మండల పరిధిలోని వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు శంకుస్థాపన చేశారు. వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో శివారు ప్రాంతంలో పంట పొలాలకు, రత్నాపూర్, కొక్కొండ, అడవి లింగాల గ్రామాలకు వెళ్లాలంటే చుట్టూ 10 కిలోమీటర్లు అదనంగా తిరిగి వెళ్లే పరిస్థితి ఉండేది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభించడంతో కళ్యాణి, లింగారెడ్డిపేట్, రత్నాపూర్, కొక్కొండ, అడవిలింగాల గ్రామస్థులకు తిప్పలు తప్పుతాయని ఎన్నో ఏళ్ల కల నెరవేరుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, ఎంపీడీవో తాహెరాబేగం, ఎంపీవో ప్రకాష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్రనాయకుడు మృతి

▸▸ నివాళులు అర్పించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



వీఎల్ నర్సింహా రెడ్డి మృతదేహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ న్యాయవాది వీఎల్ నర్సింహరెడ్డి గుండెపోటుతో సోమవారం రాత్రి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. బాధిత కుటుంబీకులను ఓదార్చి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పార్టీలు వేరైనా ఆలోచన విధానం మాత్రం ఒక్కటేనని అన్నారు. నిరుపేద కార్మికవర్గం కోసం నిరంతరం ప్రజల కోసమే పోరాటు చేసేవారని తెలిపారు. ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏ రోజు కూడా సొంతపనులు చేయించుకోలేదని ప్రతిసారి పేదల కోసం, కార్మికులకోసం పోరాటం చేశారని తెలిపారు.అదేవిధంగా సీపీఐ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు ఆయన మృతదేహం వద్ద నివాళ్లు అర్పించి పార్టీకి ఆయన అందించిన సేవలను కొనియాడారు. డిగ్రీకళాశాలల అస్తుల సాధనకోసం, క్లబ్ భవనాన్ని ప్రభుత్వ పరంచేసిన ఉద్యమం,సారా వ్యతిరేక ఉద్యమం, మహిళ సమస్యలపై పోరాటాలు చేశారని అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



సుధాకర్ కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

కామారెడ్డిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లికి చెందిన గొర్రెల కాపరి సుధాకర్ కుటుంబానికి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం రూ.20 వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొర్రెలను పెంచుకుంటూ జీవనం సాగించే పేద కుటుంబానికి చెందిన సుధాకర్ గొర్రెలను రైలు ప్రమాదం నుంచి తప్పించేందుకు ప్రయత్నించి నీటిలో పడి మృతిచెందడం బాధకరమని అన్నారు. ఆయన కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.20 వేలను అందించానని తెలిపారు. అదేవిధంగా చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ప్రేమలత అనే దివ్యాంగురాలకు ట్రై సైకిల్‌ను అందించారు. నాయకులు నిమ్మ విజయ్‌రెడ్డి, వీరన్న పటేల్, మమిండ్ల అంజయ్య, తాజా మాజీ కౌన్సిలర్‌లు చాట్ల వంశీ, మామిండ్ల రమేష్, రవి, శ్రీనివాస్, మహేష్, రమేష్, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ ఎస్ఐగా ప్రభాకర్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై ప్రభాకర్

దోమకొండ, నవంబర్ 25 (ఆంధ్రజ్యోతి): దోమకొండ ఎస్ఐగా ఎం.ప్రభాకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన డి. స్రవంతి కామారెడ్డి టౌన్‌కు బదిలీపై వెళ్లారు. నూతనంగా దోమకొండలో బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ మాట్లాడుతూ.. మండల ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలన్నారు. అంతకు ముందు పోలీసు స్టేషన్‌లో సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాస్, జానిపాషా, సిబ్బంది పాల్గొన్నారు.



చేపపిల్లలను పంపిణీచేస్తున్న అధికారులు, నాయకులు

మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీ

దోమకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చేపపిల్లల పంపిణీని మంగళవారం చేపట్టారు. దోమకొండ, సంగమేశ్వర్, ముత్యంపేట గ్రామాలలో ఉన్న మొత్తం 15 చెరువులకు సంబంధించిన మత్స్యకారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ తిరుమల గౌడ్‌లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ మత్స్య సహాయకులు జైరాం, అక్తర్ మొయిద్దీన్, దోమకొండ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు రాజానర్సు, డైరెక్టర్‌లు కొండ లక్ష్మణ్, పున్న లక్ష్మణ్, అబ్రబోయిన రాజు, వెంకటి, నారాయణ, నర్సింలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

రాజంపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని బస్వన్నపల్లి గ్రామానికి చెందిన మర్రి సునీల్‌రెడ్డి సహా ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందేలా కష్టపడతామన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్‌రెడ్డి,యూత్ అధ్యక్షుడు సల్మాన్, గ్రామ అధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, సీనియర్‌నాయకులు సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సహదేవ్,రవి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్వన్నపల్లి గ్రామస్థులు

సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

▸▸ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



రైతులతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

కామారెడ్డి రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటల సాగుపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వీడియోకాన్ఫరెన్సులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో గల రైతువేదికలో మంగళవారం రైతులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా పంటల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏఈవో దేవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విత్తన ముసాయిదా బిల్లులపై రైతులతో ముఖాముఖి చర్చించారు. ఎస్ఎఫ్ఎస్ఎం పథకంలో భాగంగా విత్తనాల సరఫరా, పంట అవశేషాలు కాల్చకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల సత్తా



మెడల్స్ సాధించిన విద్యార్థులు

దోమకొండ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ -14 రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో దోమకొండకు చెందిన 8 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య తెలిపారు. రిత్విక్ గోల్‌మెడల్, మనస్విని, విశాల్, అక్షితలు సిల్వర్‌మెడల్‌లు, మైథిలి, నిక్షిత్, కౌశిక, రిక్విత్‌లు బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు.

తలమడ్లవాసికి సిల్వర్ మెడల్

రాజంపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అండర్- 14 బాలికల విభాగంలో తలమడ్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని అక్షిత ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించిందని ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి తెలిపారు. సిల్వర్ సాధించడం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కరాటే కోచ్‌ను అభినందించారు.

జుక్కల్ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం



ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షుడు

మద్నూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): లండన్ పర్యటన ముగించుకొని మంగళవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టులో జుక్కల్ నియోజకవర్గ నాయకులు ఘనస్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడిగా ఎంపికైన ఏలే మల్లికార్జున్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన డీసీసీ అధ్యక్షుడిగా ఎంపికైన ఏలే మల్లికార్జున్‌ను అభినందించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, నాయకులను, కార్యకర్తలు కలుపుకొని సమిష్టిగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటే దిశగా పనిచేయాలని సూచించారు.

అనారోగ్య కారణాలతో మహిళ ఆత్మహత్య

బాన్సువాడటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యం కారణాలతో ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం బాన్సువాడ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీకి చెందిన మామిడి రాణి (55) తన కోడలైన మామిడి లక్ష్మీతో కలిసి సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో తాడ్కోల్ రోడ్డులోని యాక్సిస్ బ్యాంక్‌కు వెళ్లి లోన్ తీసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో రాణి అవుసుల గల్లీకి వెళ్లి వస్తానని చెప్పింది. రాత్రయినా ఇంటికి రాకపోయేసరికి ఆమె కోసం అంతటా గాలించారు. ఆమె జాడ తెలియక పోవడంతో బంధువులతో కలిసి వెతుకుతుండగా మంగళవారం స్థానిక ఎల్లయ్య చెరువుకట్ట వద్ద మృతురాలి చెప్పులు కనిపించాయి. మధ్యాహ్నం చెరువులో మృతిరాలి శవం తేలుతూ కనిపించడంతో ఆ శవాన్ని బయటకు తీయగా అది తన అత్తగారిదేనని కోడలు గుర్తించింది. ఆరోగ్యం బాగాలేక జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందని మృతురాలి కోడలు ఫిర్యాదుమేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తుల శ్రీధర్ తెలిపారు.



భూమి పూజ చేస్తున్న నాయకులు

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

రాజంపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి భూమి పూజచేసినట్లు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజల్లోకి అవాస్తవాలు తీసుకెళ్తున్నారని తెలిపారు. నాయకులు, పంచాయతీ కార్యదర్శి, పాల్గొన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ

దోమకొండ, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో సీఏ రాజు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

కామారెడ్డిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికల్లో బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ చూపుతుందని తెలంగాణ రాజ్యాధికారి పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి సంతోషి ఓ ప్రకటనలో అన్నారు. జీవో నం 46 ప్రకారం 50 శాతం రిజర్వేషన్లతో స్థానాలు ఖరారుచేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని ఇందులో ఎస్సీ, ఎస్టీల పంచాయతీలు యథాతథంగా ఉండగా బీసీలకు మాత్రమే పలుచోట్ల అన్యాయం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 22 శాతం ఇచ్చి కపట ప్రేమను చూపుతుందని విమర్శించారు.

లింగంపేట విద్యార్థుల ప్రతిభ



ఎమ్మెల్సీ చేతుల మీదుగా బహుమతి తీసుకుంటున్న విద్యార్థులు

లింగంపేట, నవంబర్ 25 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట బాలుర పాఠశాల విద్యార్థులు జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ బహుమతి సాధించినట్లు ఎంఈవో శౌకత్ అలీ తెలిపారు. సదాశివనగర్‌లోని స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో లింగంపేట బాలుర పాఠశాల విద్యార్థులు రాము, లక్ష్మణ్ సుస్థిర వ్యవసాయంపై చేసిన పరిశోధనకు ద్వితీయ బహుమతి లభించినట్లు ఆయన తెలి పారు. క్విజ్ పోటీలోనూ ద్వితీయ బహుమతి సాధించారన్నారు. బహుమతులను ఎమ్మెల్సీ అంజిరెడ్డి, డీఈవో రాజు, ఎంఈవో శౌకత్ అలీ, ఇంచార్జి హెచ్ఎమ్ వాహీద్ సిద్దీఖీలు అందించారు.

ఆకట్టుకున్న ఆవిష్కరణలు



రోడ్డుభద్రతపై అవగాహన కలిగించేలా విద్యార్థులు తయారుచేసిన ఆవిష్కరణ

సదాశివనగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలోనే పలు ప్రయోగాలను ఆవిష్కరిస్తున్న విద్యార్థులను చూస్తే ఆనందంగా ఉందని డీఈవో రాజు అన్నారు. రెండు రోజులుగా మండలంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థుల ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భిక్కనూరు మండలానికి చెందిన విద్యార్థులు రోడ్డు భద్రతపై ఆవిష్కరించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాదాల నివారణ, మ్యాన్‌హోల్స్ ప్రమాదం నుంచి కాపాడుకునే విధానం పలువురిని ఆలోచింపజేసే అంశం అన్నారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు నీటి శుద్ధీకరణ, కాలుష్య నియంత్రణ, వర్షాకాలంలో హెల్మెట్, వైపర్ వాడే విధానం, పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం, రైల్వే ప్రమాదాల నివారణ, తదితర ఆవిష్కరణలను ప్రయోగాత్మకంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్ప్రింగ్ ఫీల్డ్ పాటశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ

గాంధారి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరలను ఏఎంసీ చైర్మన్ పరమేష్, నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నివర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని, అందులో భాగంగానే అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



చీరలను అందజేస్తున్న నాయకులు

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కె- ర్యాంప్
ప్రియ 35- బాహుబలి (ది ఎపిక్)
దర్శన్- జటాధర

బాన్సువాడ

మహేశ్వరి మాస్ జాతర
వెంకటేశ్వర జటాధర

చికెన్ ధరలు

రకం	సుగుణ	పెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230